

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు చర్యలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని వీటి లక్ష్యసాధనకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధన స్కూల్ ఎడ్యుకేషన్ గ్రామ, వార్డు సచివాలయాలు, స్పందన, కడప గడపకు మన ప్రభుత్వం తదితరాంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత కార్యదర్శులతో కలసి వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు చిత్తూరు జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పాల్గొన్నారు.

- ఏటా మామిడి రైతులకు కష్టాలే...
- ధరపై రైతు సంఘాల ఆగ్రహం

మధుర ఫలానికి మద్దతు ఏదీ..?



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఏటా ఇదే పరిస్థితి ఈ ఏడాది పంట దిగుబడి 20 శాతం మించలేదు. మంచి ధరల పలుకుతుందనే ఆశలు పెట్టుకున్న మామిడి రైతులకు జిల్లా కలెక్టర్ ప్రకటించిన తోతాపూరి రకం టన్నుకు రూ.19వేలు రైతు ఆశలపై నీళ్ళు చల్లిన్నట్లైయింది. చిత్తూరు జిల్లా మామిడికి ప్రసిద్ధి ఇక్కడి మామిడి రకాలు దేశ, విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. చిత్తూరు మామిడికి ఇతర ప్రాంతాల్లో మంచి గిరాఖీ ఉంటోంది. జిల్లాలో 54,370 హెక్టార్లలో (1,36000ఎకరాలో) 68వేల మంది రైతులు మామిడి సాగు చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా పంట దిగుబడి 20 శాతానికి మించలేదు. ఇక పండ్ల గుజ్జు పరిశ్రమల విషయానికొస్తే చిత్తూరు జిల్లాలో 31 పండ్ల గుజ్జు పరిశ్రమలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 39 పరిశ్రమలున్నాయి. ఈ లెక్కన చిత్తూరు జిల్లాలోని 31 పండ్ల గుజ్జు పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో జైన్, గల్లా, ఫుడ్ ఇన్‌సీడ్స్ వంటి దిగ్గజ సంస్థలు చిత్తూరు జిల్లాలోనే ఉన్నాయి. ఏటా పండ్ల గుజ్జు పరిశ్రమలు సిండికేట్ కావడం మామిడి ధర పెంచకుండా అదుపు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. రైతు సంఘాల నేతలు ప్రత్యక్షంగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకొనే పరిస్థితి లేదు. మరోవైపు రాంపులు (తూకం) గుజ్జు పరిశ్రమల వద్ద రైతులను మోసగిస్తున్నారు. ప్రభుత్వం రైతులు మోసపోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటిస్తున్నా పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.

> ఏడాదికోసారి మధురానుభూతి అందించే మధుర ఫలాలకు మద్దతు ధరల లేక మామిడి రైతులు అల్లాడుతున్నారు. గుజ్జు పరిశ్రమల సిండికేట్, కాటాల్లో మోసాలతో మామిడి రైతులను నిలువునా ముంచేస్తున్నారు. గిట్టుబాటు ధరలు కల్పించాలంటూ రైతు సంఘాల నేతలు నెత్తినేరు కొట్టుకుంటున్నా గుజ్జుపరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చేలా ధరలు నిర్ణయిస్తుడటంతో దిక్కుతోచని స్థితిలో అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. సాగు ఖర్చులు కూడా రావడం లేదంటూ కలెక్టరేట్ సాక్షిగా కష్టించిన పంటను పారబోస్తున్నా ఏదికనికరం... సాగు ఖర్చులు కూడా రావడం లేదంటూ మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధరపై రైతుల సంఘాల ఆగ్రహం..

మామిడి తోతాపూరి రకం టన్నుకు రూ.19వేలు ప్రకటించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది పంట దిగుబడి ఎక్కుగా ఉన్న సమయంలో టన్ను రూ.20 నుంచి 22వేలు వరకు అమ్ముడు పోయిందని ఈ ఏడాది దిగుబడి తగ్గినా ధర పెరగకపోవడం పట్ల రైతు సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మామిడి రైతులు, రైతుసంఘాల నేతలతో ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండా గుజ్జు పరిశ్రమల యజమానులకు అనుకూలంగా ధర నిర్ణయిచడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రతి పదిరోజుకు పరిస్థితి బట్టి ధర నిర్ణయించడం వల్ల మామిడి రైతులకు పెద్దగా ప్రయోజనం లేదంటున్నారు. ఇప్పటికైనా రైతు సంఘాలు, మామిడి రైతులతో సమావేశం నిర్వహించాలని కోరుతున్నారు.

టన్నుకు రూ. 25వేలు ప్రకటించాలి
- కోదండ యాదవ్, మామిడి రైతు, బంగారుపాళ్యం



తోతాపురి మామిడి కిలో రూ.25లు ధర ప్రకటించాలి. జిల్లా కలెక్టర్ సమావేశంలో మామిడి ధర రూ.19లు ప్రకటించడం పట్ల ఆశాజనకంగా లేదని ఏప్రిల్ 10 నుండి 20వ తారీకు వరకు మామిడి కోతలు ఉండవు. మామిడి కోతలు ప్రారంభించే నాటికి కనీసం టన్నుకి రూ.25వేలు ఉండాలి. ప్రస్తుతం వాతావరణం అనుకూలించకపోగా కూలీలు, రవాణా క్రిమిసంసారక మందులు అధిక మోతాదులో రైతు ఖర్చు చేయాల్సి వచ్చింది. కనీస మద్దుతు ధర కిలో రూ.25లు పలికినప్పుడు రైతుకు గిట్టుబాటు అవుతుంది.

రైతులతో సమావేశం నిర్వహించాలి
- శంకర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, చిత్తూరు జిల్లా కార్యదర్శి



మామిడి మద్దతు ధర ప్రకటించే ముందు రైతులు, రైతు నాయకులతో సంప్రదించి ఉంటే మంచి రైతుల కష్టాలను చెప్పుకొనే అవకాశం కూడా ఇవ్వకుండా టన్నుకు రూ.19వేలు ప్రకటిచండం దారుణం. అలాగే గుజ్జు ప్రరిశ్రమల యజమానులు బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురుచేస్తున్నారు. తూకాల్లో మోసం రోజుల తరబడీ ఫ్యాక్టరీల ఎదుట పడిగాపులు పడాల్సివస్తోంది. ఇప్పటికైనా గుజ్జుపరిశ్రమల యజమానులు, మామిడి రైతులు, రైతు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలి.

ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో సాగు ఇలా..

ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది మామిడి సాగు ఇలా ఉంది.మ చిత్తూరు జిల్లా తోతపూరి వీస్తీర్‌నం 42,204 ఉత్తత్తి (మెటిక్ టన్నులో) 2,63, 778 నీలం విస్తీర్ణం 3,904 ఉత్పత్తి 21,570, అల్ఫాన్సో (బేనిషా, ఇతర రకాలు) విస్తీర్ణం 2005 ఉత్పత్తి 10,077. తిరుపతి తోతాపూర్తి 13,387 ఉత్పత్తి 83, 668 నీలం విస్తీర్ణం 1,536 ఉత్పత్తి 8,448 అల్ఫాన్సో విస్తీర్ణం 658 ఉత్పత్తి 2,300. అన్నమ్మయ్య జిల్లా తోతాపురి విస్తీర్ణం 17,930 ఉత్పత్తి 44,825 నీలం విస్తీర్ణం 1,680 ఉత్పత్తి 6,048 అల్ఫాన్సో విస్తీర్ణం 1,481 ఉత్పత్తి 5,480 ఉంది.

ఇదేక్కడి న్యాయం...
- హరిబాబు నాయుడు, రైతు సంఘం నాయకులు



కష్టపడి పండే రైతు అభిప్రాయం ఏమాత్రం తీసుకోకుండా ధర నిర్ణయించడం అత్యంత దారుణం. ప్రస్తుత ధర రైతులను నిలువునా ముంచేలా ఉంది. రైతు సంఘాల నేతలకు ఎలాంటి సమాచారం లేదు. పెరిగిన ఎరువులు, క్రిమిసంహారక మందులు, కూలీల రెట్లుతో మామిడి రైతుల మిగిలేమిలేదు. ఏటా మామిడి రైతులు నష్టాపోతున్నారు. ఏ పండ్ల పరిశ్రమైనా నష్టపోయిన పరిస్థితి లేదు.

రీసర్వే ప్రక్రియ వేగవంతం

స్పెషల్ చీఫ్ సెక్రటరీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విజయవాడ సిసిఎల్‌ఏ కార్యాలయం నుంచి గురువారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం, భూహక్కు పత్రాలు, భూరక్షా స్టోన్స్, గ్రౌండ్ టూ థింగ్ ప్రక్రియ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో సిసిఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు చిత్తూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద జిల్లాలో మొదటి విడతలో 134 గ్రామాలకు సంబంధించి రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ నిమిత్తం 1,44,012 స్టోన్స్ రావడం జరిగిందని కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. ఇప్పటివరకు 1,26,093 స్టోన్స్ నాటే ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని, మరో 12,183 స్టోన్స్ నాటాల్సి ఉందని, స్టోన్స్ నాటే ప్రక్రియను వేగవంతంగా ఈ నెల 15 లోపు పూర్తి చేస్తామని, భూహక్కు పత్రాలకు సంబంధించి జిల్లాలోని 134 గ్రామాల్లో 37,230 భూ హక్కు పత్రాలు రాగా, అందులో 90 శాతం భూహక్కు పత్రాలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన భూ హక్కు పత్రాలు త్వరితగతిన పంపిణీ చేస్తామని, రెండవ విడత రీసర్వే చేపట్టిన 100 గ్రామాల్లో 34గ్రామాలలో 13 నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని మిగిలిన గ్రామాలలో రీ సర్వే పనులు వివిద దశలలో కలవని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కనకప్రసాద్, రీసర్వే డిప్యూటీ తహాశీల్దార్ ఫర్వీన్, పిఓఎల్ ఆర్‌డిటి శివ, సర్వేయర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరులో పాత్రికేయులు ఏర్పాటు చేసిన చలివేంద్రంను కలెక్టర్ సగిలి షన్మోహన్ ప్రారంభించారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రంను సోమవారం కలెక్టర్ షన్మోహన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అరుణ ప్రారంభించారు. అనంతరం బస్సుస్టాప్ వద్ద ఉన్న ప్రయాణికులకు మజ్జిగను అందజేశారు. పాత్రికేయులు సేవాకార్యక్రమాన్ని కలెక్టర్ అభినందించారు. కమిషనర్ అరుణ మాట్లాడుతూ నిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉన్న పాత్రికేయులు ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లోకనాథన్, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు మహేష్, సంయుక్త కార్యదర్శి షకీల్ అభి, కార్యవర్గ సభ్యులు దొరస్వామి, చంద్ర, అయ్యప్ప, సీనియర్ పాత్రికేయులు వీర రాఘవులు, రమేష్ బాబు, మూర్తి, శివప్రసాద్, చంద్ర, నవీన్, బాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ఎంపీడీవో శ్రీనివాసన్

ప్రజాశక్తి -పాలసముద్రం: గ్రామ సచివాలయ సిబ్బందిలో స్పందన కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై ప్రత్యేకశ్రద్ధ పెట్టి సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో శ్రీనివాసన్ తెలిపారు. గురువారం వనదుర్గాపురం గ్రామ సచివాలయాన్ని ఆయన సందర్శించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణపనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రతిరోజు గ్రామ సచివాలయంలో మూడు గంటల నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలి, అందులో వచ్చిన సమస్యలను ఆన్లైన్లో అప్డేట్ చేయాలి, అప్పుడే వారివారి సమస్యలను అధికారులు అందించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా గ్రామ సచివాలయ సిబ్బందిలో సమయపాలన తప్పక పాటించాలి అప్పుడే గ్రామస్తులకు నమ్మకం వస్తుందని తెలిపారు. అనంతరం రికార్డులను తరవుగా పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసన్

అభివృద్ధి చూసి ఆదరించండి : మంత్రి



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- రొంపిచర్ల: ఏపీలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర అటవీ, విద్యుత్, గనుల పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన గురువారం రొంపిచెర్లలోని నాగిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన గృహసారథులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడుకు పచ్చమీడియా కొమ్ముకాస్తున్నారన్నారు. లేనిపోనీ నిందలను ప్రభుత్వంపై వేసి ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కొండంత మంచి చేస్తే మనం గోరంత కూడా ప్రచారం చేసుకోలేదని తెలిపారు. పుంగనూరు నియోజకవర్గంలో ఇంటింటికి తాగునీరు కుళాయిల ద్వారా నీరు ఇచ్చేందుకు రూ.2400కోట్ల టెండర్లు పిలిచామని, పైపులైన్ల ద్వారా అన్ని గ్రామాలకు నీటి సరఫరా చేస్తామని తెలిపారు. మండలంలో నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టు ద్వారా పీలేరు, రొంపిచెర్ల మండలాలకు కూడా సాగునీరు తీసుకొని వస్తామని చెప్పారు. కనీవినీ రీతిలో అభివద్ధిని చేసి చూపించామన్నారు. ప్రతి గ్రామానికి తారురోడ్డు, సీసీ రోడ్డును వేసామని అన్నారు. అలాగే కల్లూరు- రొంపిచెర్లకు డబుల్ రోడ్డు పనులు పూర్తి చేశామని అన్నారు. పేదల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ఎక్కడ ఏమీ చేయలేదని చెప్పడం టీడీపీ నాయకులకు తగదన్నారు. ఏపీలో తన అవసరం చాలా నియోజకవర్గాలకు ఉందని దీనిని దష్టిలో పెట్టుకొని తన వంతుగా గ్రామాల్లో అభివద్ధి పథకాలపై ప్రచారం కల్పించాలని సూచించారు. సమావేశంలో పుంగనూరు నియోజకవర్గ గృహసారథుల కన్వీనర్ జింకా చలపతి, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీలు విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, సర్పంచులు నాగిరెడ్డి, ఇబ్రహీం ఖాన్, హేమలత, రమణయ్య, సుధారాణి, అన్సర్ బాష, వేమాని ప్రసాద్ నాయుడు, జీవలత పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వాడకం లేదనే

డిక్లరేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కషి చేయడంలో భాగంగా ప్రతికళాశాల యాజమాన్యం వారి కళాశాలలో మాదకద్రవ్యాల వాడకం లేదని డిక్లరేషన్ తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 2023- 24 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల గుర్తింపు కొనసాగింపు కొరకు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఆర్ఐఓ, పోలీసు, అగ్నిమాపక శాఖ, డిపిఓ, మునిసిపాలిటీ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో డ్రగ్స్‌వాడకం వల్ల కలుగు అనర్థాలకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆర్ఐఓను ఆదేశించారు. జిల్లాలోని 67ప్రైవేటు 31 ప్రభుత్వ కళాశాలలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్నిచర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేటు కళాశాలలో 2023- 24 సంవత్సరానికి సంబంధించివారి కళాశాల అనుమతి కొనసాగింపు కొరకు తప్పనిసరిగా వారి కళాశాలలో మాదకద్రవ్యాల వాడకం లేదని అంశాన్ని ధ్రువీకరించి సంబంధిత యాజమాన్యాలు అందజేయాలని అన్నారు. ప్రైవేటు జూనియర్ కళాశాలల గుర్తింపు కొరకు ఏర్పాటైన త్రిసభ్య కమిటీ, సంబంధిత శాఖల అధికారులు వారి పరిధిలో వారు పరిశీలించాల్సిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికను అందజేయాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ నిబంధనల ప్రకారం ఫైర్ సర్టిఫికెట్, తరగతి గదుల కొలతలు, టాయిలెట్స్, ఆట స్థలం, ల్యాబరేటరీ,డ్రగ్స్ అబ్యూస్ సర్టిఫి కెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించి తుది నివేదికను వీలైనంత త్వరగా కమిటీకి సమర్పించాలన్నారు. తిరుపతి ఆర్ఐఓ రమేష్, డివిఈఓ చిత్తూరుదయమంద రాజు, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి డిపిఓలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ అరుణ, డిఎస్‌పి శ్రావణ్ కుమార్, లెక్చరర్స్ హేమలత సుమంత్, అధికారులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల నియత్రణ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పక్వానికి వచ్చిన కాయలను కోసేలా చూడాలి

జిల్లా ఉద్యాన శాఖ అధికారి



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానవనశాఖ డిడి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో అత్యధిక సాగులో ఉన్న మామిడి దిగుబడి చేసే సమయం వచ్చినందున రైతులు పక్వానికి వచ్చిన మామిడి పండ్లను మాత్రమే కోసేలా చూడాల్సిన బాధ్యత ప్రధానంగా ఉద్యాన శాఖపై ఉందని అందరూ సమన్వయంతో పని చేయాలని ఉద్యానవన శాఖ ఉపసంచాలకులు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం చిత్తూరులోని మ్యాంగో భవన్‌లో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సచివాలయాల్లోని ఉద్యానశాఖ సిబ్బంది, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయశాఖల సమన్వయంతో మామిడి కాయలను కోసే సమయంలో చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యానవన శాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన పంటగా మామిడి పంట ఉందని, జిల్లాలో తోతాపురి రకం సాగు 42,204 హెక్టార్లలో కలదని, ఉమ్మడి జిల్లాలో 39 గుజ్జుపరిశ్రమలు ఉండగా ఇందులో 30 పరిశ్రమలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నాయనన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటికే కిలో రూ.19లకు మామిడి ధరను ప్రకటించడం జరిగిందనన్నారు. ఇందుకోసం ప్రధానంగా చిత్తూరు జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న మామిడి రైతులకు అవగాహన కల్పించి ఉన్న మామిడి పంట ఒకేసారి కోయకుండా విడతల వారీగా కోసి ఫ్యాక్టరీకి పంపే విధంగా చర్యలు తీసుకోవాలనన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోని సిబ్బంది రెండున్నర నెలల పాటు క్షేత్రస్థాయిలో రైతులకు కోత, యాజమాన్య పద్ధతుల మీద పూర్తి అవగాహన కల్పించేలా సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొన్ని ప్రాంతాల్లో ఉన్న ర్యాంపుల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు నష్టం కలగకుండా నివారించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకష్ణ మాట్లాడుతూ వ్యవసాయ సంబంధిత అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలన్నారు. శాస్త్రవేత్తలు నాగవేణి, రాఘవేంద్ర, ఏడి మార్కెటింగ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్లు తనిఖీ



విద్యా కానుక కిట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాకు చేరిన జగనన్న విద్యాకానుక కిట్లను జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠశాలల పునఃప్రారంభం రోజున విద్యార్థులకు అందజేసేందుకు జగనన్న విద్యా కానుక కిట్లు జిల్లాకు చేరాయి. జిల్లాకు చేరిన కిట్లను చిత్తూరు లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ ఆకేంద్రాన్ని గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగనన్న విద్యా కానుక కిట్లను జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందజేసేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని, ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పంపిణీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని డివైఈఓ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. ఎంఈఓ సెల్వరాజ్ మండల ఇంజనీర్ పీరా, సిఆర్పిలు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఆదరించండి

ఎమ్మెల్యే, జెడ్‌పి ఛైర్మన్



గ్రామాల్లో పర్యటిస్తున్న జడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి- వికోట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నివర్గాలను అభివద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని బైరుపల్లి సచివాలయం పరిధిలోని పెదరాంపల్లి, బైరుపల్లి గ్రామాల్లో రెండవరోజు 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా మీ గడప వద్దకే మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని జడ్పీ ఛైర్మన్‌తో కలిసి వారు నిర్వహించారు. ఈ సందర్భంగా 291 గృహాలను సందర్శించి వారికి ప్రభుత్వపరంగా అందుతున్న అభివద్ధి పథకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని, వైఎస్సార్ చేయూత, ఆసరా, అమ్మఒడి తదితర పథకాలు మహిళలకు వరంగా మారాయని అన్నారు. రాష్ట్రం అభివద్ధి వైపు అడుగులు వేయాలంటే వైఎస్ జగనన్నకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరాను. అనంతరం ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు శ్రీరాములురెడ్డి, సర్పంచ్ నీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు మురుగేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ క్యాలెండర్ బాగుంది : పెద్దిరెడ్డి



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ చాలా బాగుందని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ ముద్రించి జిల్లాకు పంపిణీ చేసిన ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ క్యాలెండర్ వారీగా ప్రతిఏడాది ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాలను ప్రజలకు అందజేస్తోందని అన్నారు. జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంకు మేనేజర్‌కు సన్మానం



ప్రజాశక్తి - సోమల: మండలంలోని పేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరులోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్యామ్యూల్ మదనపల్లి బ్రాంచ్‌కు బదిలీ కావడంతో గురువారం స్థానిక సర్పంచ్ బాషా, మునాఫ్, మహబూబ్ బాషా, నాగేంద్ర, పలువురు గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు. బ్యాంకు విధి నిర్వహణలో ఆయన ఖాతాదారులకు ఎంతో సేవలు చేశారని కొనియాడారు.

రాజీ మార్గమే.. రాచ మార్గం..

సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- పలమనేరు: ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడం రాచమార్గమని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 12న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి గురువారం స్థానిక న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, చెక్ బౌన్స్, రెవెన్యూ, మున్సిపల్ కేసులను కూడా రాజీ పొందే అవకాశం ఉన్నాయన్నారు. 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.లక్ష్మీపతి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సమన్వయంతో మరింత ముందుకు : ఎంఈఓ

ప్రజాశక్తి - నగరి: సమన్వయంతో పాఠశాలను మరింత ముందుకు తీసుకెళదామని ఎంఈఓ శ్రీదేవి విద్యాశాఖ సంబంధిత సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో పాఠశాల వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీలు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ టీచర్ల సమన్వయ సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా పాఠశాల భవనాలు నవీకరణకు గుర్తిందన్నారు. నైపుణ్యం గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలను మరింత పురోగతికి తీసుకెళ్లడం అందరి సమన్వయంతోనే సాధ్యమన్నారు. ప్రతి విభాగానికి సంబంధించిన వారు విధులను సక్రమంగా నిర్వహించి పాఠశాల ఉన్నతికి సహకారం అందించాలన్నారు. పాఠశాల మానిటరింగ్ కమిటీ ప్రత్యేకచొరవ చూపాలన్నారు. పాఠశాలలకు అందాల్సిన జగనన్న విద్యాకానుక వివరాలు, రక్తహీనత గల విద్యార్థుల సమాచారం, 2005 నుండి 2018 వరకు పాఠశాల పరివర్తన సమాచారం సేకరించి అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులను వందశాతం నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శేషగిరి రావు, సీడీపీవో కృష్ణవేణి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహాభారత యజ్ఞంలో 'బకాసుర వధ'

ప్రజాశక్తి -సోమల: సోమల పంచాయతీ భారతంమిట్టలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో బకాసుర వధ నాటకం భారతాన్ని తిలకించడానికి వచ్చిన ప్రజలను ఆకట్టుకుంది. బుధవారం రాత్రి 9 నుండి ఉదయం 5 గంటల వరకు వెంకటేశ్వర నాటక కళామండలి వారి బందం ప్రదర్శించిన వీధి నాటకంలో పలువురు కళాకారులు వేషధారణలతో తమ హావభావాలతో పద్యాలు డైలాగులతో ఆకట్టుకున్నారు. ప్రేక్షకులు వినసొంపుగా పక్క వాయిద్యాలు తబల హార్మోనియం కళాకారులు వాయిద్య సహకారాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

పూతలపట్టు కలికిరి కొండకు

దారిని పరిశీలించిన డిఎఫ్ఓ

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు నుండి కలికిరి కొండకు దారి కొరకు చిత్తూరు డిఎఫ్ఓ చైతన్య కుమార్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ అనంతపురం వనసంరక్షణ సమితి కొరకు కమ్యూనిటీ హాల్, మొక్కలు నాటడం, చెక్ డాం పనులు తొందర్లో మొదలుపెడతామని చెప్పారు. కార్యక్రమంలో తేజేశ్వర్ రెడ్డి, గునేశ్వర్‌రెడ్డి, ఆకనంబట్టు మాజీ సర్పంచ్ దయ శంకర్ రెడ్డి, వెంగనపల్లి చిట్టిరెడ్డి, ప్రత్యూష్ పాల్గొన్నారు.

గుండ్లసాగరం గ్రామపంచాయతీ

టిడిపి ప్రెసిడెంట్‌గా బి.ఎం.సుబ్రహ్మణ్యం



ప్రజాశక్తి - గుడిపల్లి: మండలంలోని గుండ్లసాగరం గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బి.ఎం.సుబ్రహ్మణ్యంను ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లసాగరం గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి చేస్తానని, అన్ని గ్రామాల్లోని తెలుగుదేశం కార్యకర్తలను, అభిమానులు ఐక్యమత్యం చేసి తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చే విధంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను అధికారుల దష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారమార్గాలు చూపుతానని పేర్కొన్నారు.

15న మామిడితోట వేలం

ప్రజాశక్తి- పలమనేరు: జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పలమనేరు అటవీశాఖ పరిధిలోని కీలపట్ల బీట్‌లో కె.ఖాదర్ మొహిద్దిన్ సంబంధించిన 98.44 ఎకరాల భూమిలో ఉన్న 158 మామిడి చెట్లు సంబంధించిన ఫలసాయంను వేలం నిర్వహిస్తున్నట్లు ఎఫ్ఆర్ఓ నయీమ్ అలీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న మధ్యాహ్నం 3గంటలకు ఆసక్తి గల వేలం పాటదారులు 5 వేలు జరావత్తు రుసుం చెల్లించి పలమనేరులోని అటవీశాఖ కార్యాలయంలో జరుగు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

అటవీ అధికారి విధులకు ఆటంకం కలిగించారని

వ్యక్తి పై ఫిర్యాదు, కేసు నమోదు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం ఆవులపల్లె పంచాయతీ మధురమలై అటవీ ప్రాంతపరిధిలో అటవీ అధికారి దేవేంద్ర, ఫారెస్టు సిబ్బంది ఈనెల 10వతేదీ గస్తీ తిరుగుతుండగా ఆవులపల్లి పంచాయితీ మల్లేశ్వరపురం గ్రామానికి చెందిన స్వతంత్ర నాయుడు అనే వ్యక్తి ఫారెస్ట్ అధికారులపై దౌర్జన్యం చేసి అటవీ అధికారులను భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో అటవీ అధికారులు 11వ తేదీ గురువారం సోమల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తులు బైండోవర్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తులను బైండోవర్ చేసినట్టు తహశీల్దార్ బెన్‌రాజ్ తెలిపారు. గురువారం మండలంలోని టేకుముంద గ్రామంలో లోకేష్, రామ్మూర్తి అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో చిత్తూరు అంబారీ శాఖ సిఐ చంద్రశేఖర్ రెడ్డి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దీనిపై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా మొదటి తప్పుగా భావించి బైండోవర్ చేశారు. అలాగే అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు, మరోసారి అక్రమ మద్యం విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

టిడిపి కార్యకర్తలపై కేసు నమోదు

ప్రజాశక్తి- పాలసముద్రం: మండలంలో అనుమతి లేకుండా టిడిపి కార్యకర్తలు ర్యాలీలు నిరసన చేసిన వారిపై గురువారం ఎస్సై కేస్ దర్యాప్తు చేశారు. ఎస్సై మాట్లాడుతూ టిడిపి నాయకులు అనుమతి తీసుకోకుండా వారి పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన చేశారని, చట్టానికి విరుద్ధంగా ఇలాంటి ర్యాలీలు చేశారని వారి 24 మందిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

'నిందితుడిని కఠినంగా శిక్షించాలి'

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మున్సిపల్ పరిధిలోని నీళ్లకుంట గ్రామంలో ఓ బాలికపై అత్యాచారం చేసిన నాగరాజు అనే నిందితుడుని కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ బందం డిమాండ్ చేసింది. గురువారం మానవ హక్కుల బందం నీళ్ళకుంట గ్రామంలో బాధితురాలు ఇంటి చుట్టుపక్కల ఉన్న వారిని జరిగిన సంఘటనపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేళాయుధం, మాట్లాడుతూ బాలికకు మాయమాటలు చెప్పి అఘాయిత్యానికి పాల్పడి గర్భవతిని చేయడం దుర్మార్గమైన చర్యని, కిరాతకునికి శిక్షలు పడే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరారు. మహిళ నాయకురాలు రాజేశ్వరి, హేమలత, మోహన్ బాబు, వినోద్, సుబ్రహ్మణ్యం, చెంగప్ప, మునప్ప తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

14 ఎకరాల్లో అతి పెద్ద స్కంధపుష్కరిణి

ఆకట్టుకునే ఏక ధ్వజస్తంభం

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఈనెల 13 నుంచి 21వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో స్వామివారు రోజుకో అవతారంలో వివిధ వాహనాలపై పురవీధుల్లో విహరిస్తారని తెలిపారు. మే 12వ తేదీ శుక్రవారం సాయంత్రం అంకురార్పణ, 13 శనివారం 10 నుంచి 10.30గంటల మధ్య కర్కాటక లగ్నమందు ధ్వజారోహణం, రాత్రికి పెద్ద శేషవాహనం, 14 ఆదివారం చిన్నశేష వాహనం, రాత్రికి స్వామివారు వీణాపాణై హంస వాహనంపై ఊరేగుతారు. 15 సోమవారం ఉదయం సింహవాహనం, రాత్రికి ముత్యపుపందిరి వాహనం, 16 మంగళవారం కల్పవక్షవాహనం. ఆర్జిత కళ్యాణోత్సవం, రాత్రి సర్వభూపాల వాహనం.17 బుధవారం ఉదయం మోహినీ అవతారం, రాత్రికి గరుడసేవ, 18 గురువారం ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం గజవాహనం, 19 శుక్రవారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలు, 20 శనివారం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం. 21 ఆదివారం ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణ కార్యక్రమాలు జరుగుతుందన్నారు.

14 ఎకరాల అతి పెద్ద స్కంధషష్కరిణి

19వ శతాబ్దంలో కరువు నుంచి ప్రజలను కాపాడేందుకు అప్పటి కార్వేటినగరం సంస్థానాధీశుడైన వెంకట పెరుమాళ్ రాజు 14 ఎకరాల విస్తీర్ణంలో స్కంధ పుష్కరిణిని నిర్మించారు. కూలీలకు స్వయంగా మహారాజే ధనాన్ని దోసిళ్లతో నాణ్యాలను కూలిగా ఇచ్చేరని చెబుతారు. దక్షణాసియాలోనే ఎక్కడా ఇలాంటి పుష్కరిణి లేదంటున్నారు. పుష్కరిణి మెట్లపై నాటి శిల్పకళ దేవతామూర్తులు, సర్పాలు, శంగార శిల్పాలును చూడవచ్చు. నీటిమట్టం కూడా ఏ వైపు చూసినా సమాతంరంగా ఉండటం నాటి శిల్పుల గొప్పతనానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రతిఏటా శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చక్రస్నానాన్ని తెప్పోత్సవాలను శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చక్రస్నానాన్ని, తెప్పోత్సవాలను పుష్కరిణిలో వైభవంగా నిర్వహిస్తారు. అలాగే పుష్కరిణి సమీపంలో వెలసిన శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయ తెప్పోత్సవాలు కూడా ఈ పుష్కరిణిలో ఏటా వేడుకగా నిర్వహిస్తారు. అయితే పుష్కరిణీలో నీరాలి మండపం నిర్మాణ పనులు జరుగుతుంది.



వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబు అవుతున్న వేణుగోపాలస్వామి ఆలయం



ఆలయ ఆవరణంలో రంగులు దిద్దుతున్న సిబ్బంది

ఆలయ ప్రత్యేకత...

తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారితో పూజలందుకొంటున్న రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవతామూర్తులను ఇక్కడికి తెప్పించి వైఖానసులచే ప్రతిష్ఠించినట్లు పురాణ కథనం, సంతాన ప్రధాతగా శ్రీవేణుగోపాలస్వామి విరాజిల్లుతున్నారు. ఆకాశరాజు తర్వాతి వంశానికి సంతానం కలగకపోవడంతో నారాయణరాజు వెంకటాచలమున తపస్సు చేసి శ్రీనివాసును అనుగ్రహం పొందినట్లు పురాణ కథనం. ఆయన వంశానికి చెందిన వెంకట పెరుమాళ్ రాజు 1810-1719 సంవత్సరాల మధ్య కాలంలో ఆలయాన్ని నిర్మించినట్లు ప్రతీతి. ఆలయంలోని శిల్పకళా సౌందర్యం వర్ణానాతీతం. సంసాధీశుల పాలన అనంతరం 1938 నుంచి ఈఆలయం నిర్వాహణ దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చింది. 1989 ఏప్రిల్ పదో తేదీ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోకి వచ్చింది. ఆలయంలో మకరతోరణం, గోమాతతో రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలుడి విగ్రహాలను ఏకశిలతో రూపొందించడం విశేషం. ఆలయ ఆవరణంలో శ్రీఆంజనేయస్వామి ఆలయం ఎదుట ఉన్న సుమారు వంద అడుగులకు పైగా ఏకశీల ధ్వజస్తంభం భక్తులను ఆకట్టుకుంటోంది. పుత్తూరు నుంచి 12 కిలో మీటర్ల దూరంలో కార్వేటినగరం ఉంది.

ఘనంగా షిష్టిపూజలు

కార్వేటినగరం ప్రసిద్ధి స్కంధపుష్కరిణీ సమీపంలో వెలసి ఉన్న వళ్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో గురువారం షష్టి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విరాట్కు అర్చనలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం స్వామివారి విగ్రహాలను పట్టు వస్త్ర, సుగంధభరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులకు ఆలయ అధ్యక్షుడు కేశవరెడ్డి తీర్థ ప్రసాదలను అందించారు.

సామాన్యులపై ధరల భారమే.. వైసీపీ సంక్షేమ పథకమా..

మాజీమంత్రి అమరనాథ్‌రెడ్డి



ప్రజాశక్తి- పెద్దపంజాణి: రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలపై ధరల భారం మోపడమే ప్రజల సంక్షేమ పథకం అని వైసిపి భావిస్తుందని మాజీమంత్రి ఎన్.అమర్నాథరెడ్డి అన్నారు. గురువారం రాయలపేటలో గురువారం జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ గజమాలవేసి అపూర్వస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో ధరలన్నీ పూర్తిగా తగ్గిచేస్తానని హామీ ఇచ్చిన మాట ఇప్పటికీ అందరికీ గుర్తుందని నాలుగు సంవత్సరాల ముందు నిత్యవసరదా వస్తువుల ధరలు వైసిపి ప్రభుత్వంలో ఉన్న నిత్యవసర ధరలను బేరీజు వేసుకుంటే విపరీతంగా ధరలను పెంచి ప్రజలనడ్డి విరుస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చిన వైసిపి ప్రభుత్వంను సాగనంపేందుకు ప్రజలందరూ వేచి చూస్తున్నారని అన్నారు. ప్రజలందరూ టిడిపికి అండగా ఉండాలని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజారంజక పాలన సాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆనంద్ కుమార్, తెలుగుయువత అధ్యక్షులు నాగరాజు రెడ్డి, లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తి, వీరపల్లి ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, మండల నాయకులు, చలపతి సుబ్రహ్మణ్యం రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పాలనపై మంత్రి ప్రశంసల వెల్లువ



- స్థానిక మహిళల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్న మంత్రి

ప్రజాశక్తి -సోమల: దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఏ నాయకుడు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిన దాఖలాలు లేవని అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల అభిమానాన్ని మన్ననను పొందారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన సోమల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో గహసారధులు, వాలంటీర్లతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చి వచ్చే ఎన్నికలలో ప్రతి గడప గడపకు వెళ్లి ధైర్యంగా ఓటు అడిగే విధంగా జగన్ పాలన చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను బుట్టదాఖలు చేసి జగన్ చేస్తున్న అభివద్ధిని చూసి ఓర్వలేక తన అనుకూలమైన పత్రికలు, మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మూడు సంవత్సరాల పాలనలో 98.44% ఎన్నికల హామీలను నెరవేర్చిన ఘనత జగన్ కే దక్కుతుందని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి చేసిన అభివద్ధి గురించి ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికలలో మళ్ళీ జగన్‌కి ప్రజలు పట్టం కట్టేలా కష్టపడాలని, గహ సారధులు వాలంటీర్లు బాధ్యతగా ముందుకు సాగాలని అన్నారు. ఇప్పటికే మండలంలో ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు తారు రోడ్లు వేయడం జరిగిందని ప్రతి గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. అలాగే మండలంలో ఆవులపల్లె వద్ద ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తిచేసి త్వరలో రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు నిరంతరం అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వైయస్ జగన్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కషిచేయాలని కోరారు. అనంతరం పలురీ వద్ద నుండి వినతి పత్రాలను స్వీకరించారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ సోమల మండలంలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవని రానున్న ఎన్నికలలో నియోజకవర్గంలోని అత్యధిక మెజార్టీ సోమల మండలంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి పర్యటన కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మైనార్టీ ద్రోహి జగన్ రెడ్డి : గాజుల ఖాదర్ బాషా

ప్రజాశక్తి- కుప్పం: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముస్లింల ద్రోహి అని, ఫేక్ మాటలతో ముస్లింలకు మోసం చేస్తున్నారనికుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా తీవ్రంగా దుయ్యబట్టారు. గురువారం నియోజకవర్గ అధ్యక్షులు జాకీర్ ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు పెంచిన విమాన చార్జీలు వెంటనే తగ్గించాలని కుప్పం బస్టాండ్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్ యాత్రికులకు ఇదేమి ఖర్మ అన్నారు. నాడు హజ్ యాత్రకు దర్జాగా వెళ్లే వారు నేడు బేజారుగా వెళుతున్నారని అన్నారు. హజ్ యాత్రకు వెళ్లేందుకు రూ.83వేలు అదనపు భారం పెంచడాన్ని ఖండిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం గత 4 ఏళ్లుగా మైనార్టీలను అట్టడుగు స్థాయికి నెట్టేశారని, బూటకపు సంక్షేమంతో మోసపు మాటలతో మైనార్టీలను నయవంచనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ భూములను వైసీపీ నేతలు అడ్డంగా దోచుకున్నా జగన్ రెడ్డి చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి మైనారిటీ ద్రోహిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు సర్దార్ అన్సర్, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి గని ఉల్ల, మండల ఉపాధ్యక్షులు మునాఫ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి నబి, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం సోదరులు

రక్షణ చర్యలు పాటిస్తే మామిడి లాభదాయకం



ప్రజాశక్తి- నగరి: రక్షణ చర్యలు పాటిస్తే మామిడి లాభదాయకమని జిల్లా ఉద్యాన అధికారి డి.మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఉద్యానశాఖ అధ్వర్యంలో నగరి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రైతు భరోసా కేంద్రాలకు చెందిన విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్, మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ అధికారులకు మామిడి కాయలవద్ధి, కోత దశలో చేపట్టవలసిన పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్వానికి వచ్చిన మామిడి కాయలను దశలవారిగా కొస్తే రైతుల మంచి దిగుబడి మంచి ధర వస్తుందని తెలియజేశారు. కాల్షియం కార్బైడ్ వాడి మామిడి కాయలను మాగపెట్టకూడదన్నారు. జిల్లా వ్యవసాయ సలహా సాంకేతిక బదలాయింపు కేంద్రాల శాస్త్రవేత్త రాఘవేంద్ర మాట్లాడుతూ పండుఈగ నివారణ బుట్టలు ఎకరానికి 8 చొప్పున కట్టడం వలన మామిడిపై పండు ఈగను నివారించవచ్చన్నారు. అలాగే కాయకోత తరువాత తప్పనిసరిగా కొమ్మ కత్తిరింపులు చేసి బోర్డియాక్ పేస్టు పూయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి జె.మురళీకష్ణ మాట్లాడుతూ ఆర్కా మేంగో స్పెషల్ లీటరుకు 5 గ్రాముల చొప్పున కలిపి మామిడి పంటలో వాడితే దిగుబడి పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీహెచ్ కోటేశ్వరరావు, ఏడీఏ సౌభాగ్యలక్ష్మి, ఏవో రాఘవేంద్ర, ఉద్యాన అధికారి లోకేష్, నగరి, నింద్ర, విజయపురం మండలాల రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో భూదందాలు అరికట్టాలి

డిటికి జనసేన వినతి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలో భూదందాలు, భూ ఆక్రమణలు నిరాటకంగా కొనసాగుతూనే ఉన్నాయని జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న గురువారం తెలిపారు. మండలంలో ఇలాంటి సమస్యలు పునరావతం అవుతూనే ఉన్నాయనీ మండల డిప్యూటీ తహశీల్దార్ కోమలకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా గొడుగు చింత పంచాయతీ తార్లబైలు సరిహద్దు ప్రాంతాల్లో విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటున్నారనీ, వీటిని అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో భూమిలేని నిరుపేదలకు సహాయం చేయటానికి ఒక సెంటు భూమి కూడా దొరకదని అన్నారు. నిరుపేదలకు మిగులు భూమి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకుని భూదందాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి కోలార్ వెంకటేష్, సీనియర్ నాయకులు శేఖర్, కార్వేటినగరం మండలం ఉపాధ్యక్షులు విజయ్ పాల్గోన్నారు.



మహాభారత యజ్ఞం నిర్వహణకు

రూ.20వేల విరాళం

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ భారతం మిట్టలు నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞం కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని వ్యక్తిగత సహాయకుడి ద్వారా అందజేశారు. మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఇరికిపెంట ఎంపీటీసీ హరినాథ్, వైసిపి నాయకులు వరదం వెంకటరమణ, వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఎంపీటీసీ నాగభూషణం రెడ్డి, శోభన్‌బాబు నిర్వాహకులకు నగదును అందజేశారు.